నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 సంచిక: 22 | సోమవారం, 22 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-






## గాంధీ సరోవర్‌కు.. రక్షణ భూములు

**రాజ్‌నాథ్‌కు థ్యాంక్స్ చెప్పిన సీఎం రేవంత్**

ఆదిలాబాద్‌లో విమానాశ్రయం విస్తరణ

కార్గో, ఎంఆర్‌వో, హ్యాంగర్ సౌకర్యాలు కల్పించాలని వినతి

సాయంత్రం రైల్వే మంత్రితో రేవంత్ కీలక భేటీ

మెట్రో రుణ విడుదలపై కేంద్రం పెద్దలతో చర్చలు

5

సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ఢిల్లీలో సమావేశమయ్యారు. మూసీ నది ప్రక్షాళనలో భాగంగా బాపూఘాట్ వద్ద చేపడుతున్న 'గాంధీ సరోవర్' ప్రాజెక్టుకు రక్షణశాఖ భూములను బదలాయించడంపై చర్చించారు. కేంద్రం నుంచి భూములిచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ లభించినందుకు రక్షణ మంత్రికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు.

## అధికారంలోకి రాగానే హనుమాన్ నగర్ వాసులకు పట్టాలిస్తాం



**రాజేంద్రనగర్: వాస్తవ తెలంగాణ** రాబోయే ఎన్నికల్లో మళ్ళీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు హనుమాన్ నగర్ వాసులకు తానే స్వయంగా పట్టాలు తీసుకొచ్చి ఇస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ భరోసా ఇచ్చారు. ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో కలిసి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం హనుమాన్ నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూసీకి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న హనుమాన్ నగర్ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తోందన్నారు. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకుంటామని తెలిపారు. ఈ ప్రాంతంలో 50 ఏండ్ల నుంచి ప్రజల నివసిస్తున్నారని, ఇప్పుడు అధికారులు వచ్చి మూసీ ప్రాజెక్టు పేరుతో ఖాళీ చేయాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కూల్చడమే తప్ప నిర్మించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం..



**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, వాస్తవ తెలంగాణ** నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తాడూరు మండలం సిర్సివాడ గ్రామం వద్ద దుందుభి వాగుపై రూ.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ ఎమ్మెల్యే అనురుద్ రెడ్డి, తో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క (ధనసరి అనసూయ) సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల నాటి కలను సాకారం చేయడంలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అసాధారణమైన పట్టుదలతో కృషి చేశారని రాష్ట్ర పంచాయతీరాజ్, మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ప్రశంసించారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటి సాధన కోసం నిరంతరం శ్రమించే నాయకులు సమాజానికి ఎంతో అవసరమని, అలాంటి నాయకులను ప్రజలు గుండెల్లో పెట్టుకుని ఆదరించాలని మంత్రి సీతక్క తెలిపారు. సిర్సివాడ గ్రామం వద్ద దుందుభి వాగుపై రూ.20 కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ..

ఈ వంతెన నిర్మాణం కేవలం ఒక అభివృద్ధి కార్యక్రమం మాత్రమే కాదని, వేలాది మంది ప్రజల జీవితాలను సులభతరం చేసే చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. అనేక సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న కల నేడు నిజమవుతుండడం ఆనందంగా ఉందని బ్రిడ్జి నిర్మాణానికి నాణ్యత ప్రమాణాలు పాటించి వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సీతక్క అధికారులను

## త్రిపుల్ మర్డర్ కేసును ఛేదించిన పోలీసులు




**నల్లగొండ వాస్తవ తెలంగాణ** మిర్యాలగూడ పట్టణంలోని కలాల్‌వాడలో ఈ నెల 4వ తేదీన జరిగిన అగ్నిప్రమాద ఘటనలో ముగ్గురు సజీవదహనమైన కేసును నల్లగొండ జిల్లా పోలీసులు ఛేదించారు. ఆదివారం నల్లగొండ జిల్లాకేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో హత్యకేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ శరత్‌చంద్ర పవార్ వెల్లడించారు. తొలుత ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంగా భావించిన ఈ ఘటన వెనుక పథకం ప్రకారం జరిగిన హత్య ఉన్నట్టు పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. డీసీఆర్‌బీ డీఎస్పీ జి. రవి పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పడి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలను విశ్లేషించి నిందితుడిని గుర్తించి అరెస్టు చేశారు. దర్యాప్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం, ఊళ్ళ పాలెం గ్రామానికి చెందిన కాళహస్తి శిరీష్ కుమార్ ఈ ఘాతుకానికి పాల్పడినట్టు నిర్ధారణ అయ్యింది. నిందితుడు గతంలోనే వివిధ ప్రాంతాల్లో దొంగతనాలు, మోసాలకు పాల్పడిన చరిత్ర కలిగి ఉన్నట్టు విచారణలో తేలింది. **(మిగతా 2లో..)**



# హైదరాబాద్‌లో.. రెంట్ జాస్తి!

## ఐటీ ఉద్యోగులకు అద్దెల గుబులు

7

సొంత ఇంటి వైపు సరికొత్త ఆలోచనలు.. ఐటీ కారిడార్‌లో పెరుగుతున్న ఇంటి రెంట్లు

గచ్చిబౌలి, మణికొండ, కొండాపూర్, మాదాపూర్, తెల్లాపూర్ ఏరియాల్లో డిమాండ్

పెద్దమొత్తంలో రెంట్లు పెంచేసిన ఇంటి ఓనర్లు.. 2 బీహెచ్‌కే ₹40 నుంచి ₹50వేల డిమాండ్

సొంతింటి కొనుగోలు బెటర్ అంటున్న ఐటీ జాబర్స్.. అపార్ట్‌మెంట్లు, విల్లాల వైపు చూపులు

రాబోయే రెండు మూడేళ్లలో స్థిరమైన వృద్ధి ఉంటుందన్న రియల్ వ్యాపారులు

హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో గడిచిన కొన్ని నెలలుగా నివాస గృహాల అద్దెలు ఊహించని రీతిలో పెరిగిపోవడం సగటు ఉద్యోగులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. కరోనా తర్వాత పరిణామాల్లో వర్క్ ఫ్రమ్ హోమ్ పూర్తిగా ముగిసిపోవడం, గ్లోబల్ కంపెనీలన్నీ ఉద్యోగులను ఆఫీసులకు రప్పించడంతో పశ్చిమ హైదరాబాద్ పరిధిలోని గచ్చిబౌలి, మణికొండ, కొండాపూర్, మాదాపూర్, తెల్లాపూర్ వంటి పరిసర ప్రాంతాల్లో ఫ్లాట్ల కొరత ఏర్పడింది. దీన్ని ఆసరాగా చేసుకుని ఓనర్లు అద్దెలను భారీగా పెంచేశారు. సాధారణ 2బీహెచ్‌కే, 3 బీహెచ్‌కే ఫ్లాట్ల అద్దెలు ఏకంగా నెలకు ₹40వేల నుండి ₹60వేల వరకు పలుకుతుండటంతో ఐటీ ఉద్యోగులు ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నారు.

# త్రిపుల్ మర్డర్ కేసును ఛేదించిన పోలీసులు

తెలుగు మ్యాట్రిమోనీ వంటి వివాహ వెబ్‌సైట్ల ద్వారా మహిళలతో పరిచయాలు పెంచుకుని, వారి నమ్మకాన్ని సంపాదించి వివాహం చేసుకోవడం లేదా వివాహం చేసుకుంటానని నమ్మించి ఆర్థిక ప్రయోజనాలు పొందడం నిందితుడి అలవాటుగా మారినట్టు పోలీసులు గుర్తించారు. ఇదే విధంగా బాధితురాలు ధనలక్ష్మితో కూడా పరిచయం ఏర్పరుచుకుని వివాహం చేసుకున్నాడు. కాలక్రమేణా ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో ధనలక్ష్మి అతడిని దూరం పెట్టింది. హాజీపూర్‌లో ఒక మహిళను మోసం చేసిన కేసులో జైలులో ఉన్న సమయంలో తనకు సహాయం చేయకపోవడం, బెయిల్ కోసం ప్రయత్నించకపోవడం పట్ల నిందితుడు ఆగ్రహం పెంచుకున్నాడు. ఈ క్రమంలో ధనలక్ష్మి, ఆమె పిల్లలను హత్య చేయాలని ముందుగానే నిర్ణయించుకున్నాడు. తన ప్రణాళికలో భాగంగా నేరానికి కొన్ని రోజుల ముందే పరిస్థితులను పరిశీలించాడు. సంఘటన జరిగిన రోజు ఉదయం తన ఇంటి సమీపంలో ఉన్న యాక్టివా స్కూటీని దొంగిలించి మిర్యాలగూడ వైపు బయల్దేరాడు. మార్గమధ్యలో ఒక ప్లాస్టిక్ క్యాన్ కొనుగోలు చేసి పెట్రోల్ బంకులో పెట్రోల్ నింపించుకున్నాడు. అనంతరం పలు ప్రాంతాల్లో తిరుగుతూ రాత్రి వరకు సమయం గడిపి అనుమానం రాకుండా జాగ్రత్త పడ్డాడు. రాత్రి సమయంలో బాధితురాలి ఇంటి పరిసరాలను గమనించి అందరూ నిద్రలో ఉన్నారని నిర్ధారించుకున్న తర్వాత ఇంట్లోకి ప్రవేశించాడు. అక్కడ ఉన్న ప్లాస్టిక్ బకెట్‌లో పెట్రోల్ పోసి నిద్రిస్తున్న వారిపై చల్లాడు. అనంతరం అగ్గిపుల్ల గీసి మంటలు అంటించి సంఘటనను ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలా కనిపించేలా ప్రయత్నించాడు. ఈ క్రమంలో మంటలు నిందితుడికి కూడా అంటుకున్నప్పటికీ అక్కడి నుంచి తప్పించుకుని పరారయ్యాడు. బాధితురాలు ధనలక్ష్మి సంఘటన జరిగిన రోజు ఇంట్లో లేకపోవడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకుంది. అయితే ఇంట్లో నిద్రిస్తున్న ఆమె తల్లి వనం చంద్రమ్మ (48), కుమారుడు లక్ష్మణ్ (17), కుమార్తె ప్రణతి (15) మంటల్లో చిక్కుకుని సజీవదహనమయ్యారు. సంఘటనా స్థలంలో లభించిన సూక్ష్మ ఆధారాలు, కాలిపోయిన ఇంటి వెనుక భాగంలో లభించిన పెట్రోల్ వాసన ఉన్న బకెట్, వివిధ ప్రాంతాల్లోని సీసీటీవీ దృశ్యాలు, ప్రయాణ మార్గానికి సంబంధించిన సమాచారం, సాంకేతిక ఆధారాలను విశ్లేషించిన పోలీసులు నిందితుడి కదలికలను గుర్తించి అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి స్కూటీ, పెట్రోల్ క్యాన్, బకెట్, పాక్షికంగా కాలిపోయిన షర్ట్, హెల్మెట్, సెల్‌ఫోన్, ఘటనాస్థలంలో వదిలివెళ్లిన చెప్పులను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్లిష్టమైన కేసును అత్యంత వేగంగా ఛేదించిన డీసీఆర్‌బీ డీఎస్పీ జి.రవి, మిర్యాలగూడ వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎం. నాగభూషణరావు, ప్రొహిబిషనరీ ఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుళ్లు జి. రాజారాం, నల్లగంతుల శ్రీను, ఎస్. వెంకటేశ్వర్లు, హుస్సేన్, బి. వీరబాబు, జి. నర్సింహ, బి. ప్రసాద్‌ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రశంసాపత్రాలు, నగదు రివార్డులను ప్రకటించారు.

# రైతుకు తన సొంత భూమికి వెళ్లే దారి కూడా లేదా జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించాలి సీ పీ ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**

సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండలం ఆత్మకూర్ గ్రామ పరిధిలోని గాబతీజవవ చీశీ. 253/ఖ-1 లో ఉన్న వ్యవసాయ భూమికి వెళ్లే దారిని పూర్తిగా మూసివేయడంతో రైతు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సీపీఎం సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ గొల్లపల్లి జయరాజు సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఒక రైతు తన సొంత భూమికి వెళ్లే దారి కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరంచుట్టుపక్కల భూములు వెంచర్లుగా మారాయని చెప్పి, మధ్యలో ఉన్న రైతును భూమికి దూరం చేయడం అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారురైతు ఇప్పటికే సంబంధిత అధికారులకు, ఆర్డీవోకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ, స్థల పరిశీలన జరిగినప్పటికీ ఇప్పటి వరకు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించకపోవడం ఆందోళన కలిగించే విషయమని పేర్కొన్నారు.రైతు ఎవరి భూమిని అడగడం లేదు. తన సొంత భూమికి వెళ్లే దారిని మాత్రమే కోరుతున్నాడు. ఇది ఉపకారం కాదు రాజ్యాంగం కల్పించిన హక్కు జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి రైతుకు న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు.అలాగే సమస్యను మరింత ఆలస్యం చేయకుండా, సంబంధిత రెవెన్యూ అధికారులు చట్టబద్ధమైన చర్యలు తీసుకుని రైతుకు తన భూమికి వెళ్లే మార్గం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో రైతులకు న్యాయం జరిగే వరకు సీపీఎం ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.రైతు భూమికి దారి కల్పించాలి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది. అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రమేష్ గౌడ్ బక్కన్న రత్నయ్య మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి, ప్రజలకు జన్మదిన కానుకగా ఈ హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన జరిగేలా చేసిన కృషి అభినందనీయమన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం నిరంతరం శ్రమించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ప్రత్యేక అభినందనలకు అర్హులని కొనియాడారు.ఈ బ్రిడ్జి నిర్మాణంతో నాగర్‌కర్నూల్, జడ్చర్ల నియోజకవర్గాల మధ్య అనుసంధానం మరింత బలపడుతుందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో దుందుభి వాగు ఉధృతంగా ప్రవహించే సమయంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని చెప్పారు. విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు, అత్యవసర సేవలు పొందాల్సిన ప్రజలందరికీ ఈ వంతెన ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.వాగులపై వంతెనలు లేకపోతే గ్రామీణ ప్రాంత ప్రజలు ఎంతటి కష్టాలు పడతారో తనకు బాగా తెలుసని మంత్రి చెప్పారు. తాను కూడా అడవి ప్రాంతం నుంచి వచ్చిన వ్యక్తినేనని, ప్రజల ఇబ్బందులను దగ్గరగా చూసిన అనుభవం తనకు ఉందన్నారు. అందుకే గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, వంతెనలు, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారత కోసం అనేక విప్లవాత్మక కార్యక్రమాలు అమలు చేస్తోందని మంత్రి వివరించారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం బలపడుతుందని, కుటుంబం బలపడితే సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని ఆమె తెలిపారు. మహిళలు అందరూ స్వయం సహాయక సంఘాల్లో చేరి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్న స్థాయి వ్యాపారాల నుంచి పెద్ద స్థాయి పరిశ్రమల వరకు మహిళలు ముందుకు రావాలని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.మహిళల అభివృద్ధినే రాష్ట్ర అభివృద్ధిగా భావిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ఒకేరోజు సుమారు 8 వేల మహిళా భవనాలకు శంకుస్థాపన జరగడం దేశంలోనే ఒక చారిత్రాత్మక ఘట్టమని తెలిపారు. ప్రస్తుతం ఆ భవనాల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.మహిళలు జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలకు వచ్చినప్పుడు వసతి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రత్యేకంగా మహిళా భవనాలను నిర్మిస్తున్నామని చెప్పారు. ఒక్కో భవనానికి సుమారు రూ.5 కోట్ల వ్యయంతో ఆధునిక సౌకర్యాలు, సమావేశ మందిరాలు, శిక్షణ కేంద్రాలు, విశ్రాంతి గదులు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే విధంగా ఈ భవనాలు ఉపయోగపడతాయని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి మహిళకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. మహిళలు కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా వ్యాపార రంగంలో కూడా రాణించాలని కోరారు. ముఖ్యంగా హైదరాబాద్--శ్రీశైలం జాతీయ రహదారి పరిసర ప్రాంతాల్లో పర్యాటకం, ఆహార ఉత్పత్తులు, చేతివృత్తులు, సేవా రంగాల్లో వ్యాపార అవకాశాలను వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.నాగర్‌కర్నూల్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి తెలిపారు. తన శాఖ ద్వారా ఇప్పటికే సీఆర్ నిధుల కింద రూ.30 కోట్లు, ఎంఆర్ నిధుల కింద రూ.13 కోట్లు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.15 కోట్లు, వివిధ రహదారి అభివృద్ధి పనులకు రూ.84 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు గణనీయంగా మెరుగుపడతాయని హామీ ఇచ్చారు. ఇంకా నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు తన శాఖ నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు.

**ప్రజల చిరకాలిక కోరిక నెరవేరింది : ఎంపీ డాక్టర్ మల్లు రవి...**

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ.. ఈ ప్రాంత ప్రజల చిరకాలిక కోరిక నెరవేరిన సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దుందుభి వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన జరగడం ఈ ప్రాంత ప్రజలకు చారిత్రాత్మక ఘట్టమని తెలిపారు.2008లో తాను జడ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో సిర్సివాడ గ్రామం జడ్చర్ల నియోజకవర్గ పరిధిలో ఉండేదని గుర్తు చేశారు. అప్పటి నుంచే ఈ ప్రాంత ప్రజల రాకపోకల సమస్యలను గుర్తించి వంతెన నిర్మాణం కోసం ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదన్నారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో చివరకు బ్రిడ్జి నిర్మాణానికి ఆమోదం లభించిందని తెలిపారు. ఈ వంతెన నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డిను ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ ప్రశంసనీయమని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు జిల్లా వాసి కావడం వల్ల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించారని, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అలాగే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తోందని అన్నారు.విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలు, ఆధునిక సౌకర్యాలతో కూడిన పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోందని ఎంపీ వెల్లడించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఈ ప్రాంతానికి తీసుకురానున్నట్లు ఎంపీ డాక్టర్ మల్లు రవి తెలిపారు.ఎమ్మెల్సీ డాక్టర్ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ... ఈ ప్రాంత ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న 50 ఏళ్ల చిరకాల స్వప్నం నేడు సాకారం కావడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రజల కలను నిజం చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్కకు ఈ ప్రాంత ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్సీ డాక్టర్ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి తెలిపారు.ప్రజల అవసరాలను గుర్తించి, వారి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఆయన అన్నారు. రాజకీయాలు అనేవి ప్రజాసేవకు వేదిక కావాలని, నీతి, నిజాయితీ, పారదర్శకతతో ప్రజల కోసం పనిచేయడమే తమ కుటుంబ లక్ష్యమని తెలిపారు. తాను రాజకీయ జీవితంలో అనుసరిస్తున్న విలువలు, సిద్ధాంతాలనే తన కుమారుడు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి కూడా కొనసాగిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్నారని చెప్పారు.ఈ ప్రాంత ప్రజల రాకపోకల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే ఈ వంతెన నిర్మాణం పూర్తయితే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కొత్త ఊపిరి లభిస్తుందని, వ్యవసాయం, వ్యాపారం, విద్య, వైద్య రంగాలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా నాగర్‌కర్నూల్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన నిధులు, సహాయ సహకారాలు అందించాలని మంత్రి సీతక్కను ఎమ్మెల్సీ కోరారు.

ప్రజల సంక్షేమం, ప్రాంతీయ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలంతా సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వంతెన నిర్మాణం ఈ ప్రాంత చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని ఎమ్మెల్సీ డాక్టర్ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

**50 ఏళ్ల కల సాకారం.... : ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**


నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న 50 సంవత్సరాల కల మంత్రి సీతక్క చేతుల మీదుగా నెరవేరడం ఎంతో ఆనందంగా ఉందని నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ ప్రజల తరఫున మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎంతో మంది రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు గతంలో ఈ సమస్య పరిష్కారం కోసం ప్రయత్నించినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదని, అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో మంత్రి సీతక్క చొరవతో ఈ కల సాకారం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి సీతక్క ఇప్పటికే సుమారు రూ.1000 కోట్ల మేర నిధులు మంజూరు చేశారని, తాజాగా మరో రూ.20 కోట్ల నిధులను కూడా కేటాయించడం ఆమెకు నియోజకవర్గంపై ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని, ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమం, సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఇందిరమ్మ చీరల పంపిణీతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే విద్య, వైద్యం, ఆరోగ్య రంగాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి తెలిపారు.జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ... సీర్సవాడ గ్రామం వద్ద దుందుభి వాగుపై హై లెవల్ వంతెన నిర్మాణం పూర్తయితే ఊర్కొండ, మాదారం, కల్వకుర్తి ప్రాంతాల ప్రజలకు నాగర్ కర్నూల్ రావడం తో పాటు, నాగర్ కర్నూల్ నుండి హైదరాబాద్‌తో పాటు శంషాబాద్ విమానాశ్రయానికి రాకపోకలు మరింత సులభతరం అవుతాయని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు.ఈ వంతెన నిర్మాణం ద్వారా దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఈ ప్రాంత ప్రజల చిరకాలిక ఆకాంక్షను నెరవేర్చేందుకు కృషి చేసి, వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నందుకు ఆమెను అభినందించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం అనే ద్వంద్వ లక్ష్యాలతో ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి వర్గానికి సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఈ సందర్భంగా తెలిపారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా పనిచేస్తోందని అన్నారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన దుందుభి వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర మంత్రి సీతక్క శంకుస్థాపన చేయడం ఆనందదాయకమని, ఈ వంతెన నిర్మాణంతో స్థానిక ప్రజల ఎన్నో ఏళ్ల ఆశ నెరవేరనుందని తెలిపారు. గత ప్రభుత్వాలు ఉమ్మడి పాలమూరు జిల్లాపై తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించాయని, జిల్లాకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే ముఖ్యమంత్రి లక్ష్యంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. గత పాలకులు హామీలకే పరిమితమై ప్రజలను మోసం చేశారని, ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి మాత్రం మాటలు కాకుండా చేతల్లో చూపిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ... రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అందరికీ అక్కలాంటివారని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ఆమె ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా దుందుభి వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం అభినందనీయమని తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, జడ్చర్ల నియోజకవర్గాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రయాణ సమయం తగ్గి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహదపడుతుందని ఎమ్మెల్యే అన్నారు.దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఈ సమస్యకు ప్రజా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతోందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు. పేద మరియు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సంక్షేమ పథకాల అమలుతో పాటు విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల అభివృద్ధి వంటి కీలక రంగాలపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారి అవసరాలకు అనుగుణంగా పాలన అందిస్తున్న ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.

ఈ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయం, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ కాలనీ సమస్యలపై ఎంఎంసి కమిషనర్ మరియు జోనల్ కమిషనర్‌లకు వినతి

**-నాగారం లోనే ఆదర్శ కాలనీగా తీరుతాం.**

**-నూతన( ఎస్ఎన్సీ)యునైటెడ్ వెల్ఫేర్ కల్చరర్ అసోసియేషన్..**







**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం సత్యనారాయణ కాలనీ నూతన యునైటెడ్ వెల్ఫేర్ కల్చరల్ అసోసియేషన్ (రిజి.నెం. 378/2026) ఆధ్వర్యంలో కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై సోమవారం మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. టి జె ఎస్ నాగారం అధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఖ. శ్రీనివాస్ రెడ్డిలి, కోశాధికారి మేగావాత్ భద్రు నాయక్, ఉపాధ్యక్షులు దీ. సూర్య చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు సాయిలు, సంయుక్త కార్యదర్శి వీ. శ్రీనివాస్ రెడ్డిలి, సత్యనారాయణ కాలనీ యునైటెడ్ టీం 2026 తదితరులు కలిసి మొదట ఎం ఎం సి కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, ఐ ఏ ఎస్ ని, అనంతరం ఉప్పల్ జోన్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా, ఐ ఏ ఎస్ ని వారి ఛాంబర్‌లో కలిసి సమస్యలను వివరించారు.

**ప్రధాన సమస్యలు :**

1. విద్యుత్ ప్రమాదాల నివారణ: రోడ్లపై విద్యుత్ తీగలకు తగులు తున్న చెట్ల కొమ్మలను వెంటనే ట్రిమ్మింగ్ చేయాలి.
2. రోడ్డు పనులు: కాలనీలోని పలు రోడ్ల అసంపూర్తిగా ఉన్న సిమెంట్ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి.
3. ట్రాఫిక్ సమస్య: రోడ్ నెం. 7 చివరన ట్రాఫిక్‌కు అంతరాయంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను సురక్షిత ప్రదేశానికి మార్చాలి.
4. మహిళల భద్రత: కాలనీ కూడళ్లలో రాత్రిపూట భద్రత కోసం హై వాట్స్ ఎల్ ఈ డి స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలి.
5. పలు రోడ్ల లో ఉన్న డ్రైనేజ్ మాన్ హోల్ రిపేర్లు లేక నూతన మాన్ హోల్స్ ఏర్పాట్లు గురించి.
6. చాలా పాతగా శిధిలమైన విద్యుత్ స్థంబాలను మార్చి కొత్త వాటిని ఏర్పాటు చేయాలని కోరారు.



సదరు కమీషనర్లు సానుకూలంగా స్పందించి, సమస్యలను త్వరిత గతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ''మా కాలనీలోని చిన్న చిన్న సమస్యలు పరిష్కారం అయితే సత్యనారాయణ కాలనీని నాగారం 5వ వార్డులోనే ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దుతాము అని నూతన కాలనీ యునైటెడ్ వెల్ఫేర్ కల్చరర్ అసోసియేషన్ ద్వారా అధికారుల సహకారం కోరుతున్నాము" అని కమిటీ ప్రధాన కార్యదర్శి ఖ. శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# పెద్దశంకరంపేటలో ప్రభుత్వ భూములు కబ్జా

**శిఖం భూములలో బహుళ అంతస్తుల నిర్మాణాలు..**

**లీడర్ల సపోర్టుతో కోట్ల భూములు హాంఫట్**

**పట్టించుకోని అధికారులు**

**ప్రభుత్వ ఆఫీసులను వదలట్లేదు..**




**నారాయణఖేడ్,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పెద్దశంకరంపేట్ మండలం తిరుమలాపూర్ ఎర్రకుంట చెరువులోని 258 సర్వే నంబర్ లోని 2:27 ఎకరాల కోట్లాది రూపాయల విలువైన శిఖం భూమి అన్యాక్రాంతమయ్యింది.పెద్దశంకరంపేటకు చెందిన కొందరు బడాబాబులు 256 మరియు 257 సర్వే నశీబర్లలోని పట్టా భూములను రిజిస్ట్రేషన్ చేయించి 258 సర్వే నంబర్ లోని శిఖం భూమిని పొజిషన్ చూపించారు. కొనుగోలు దారులకు. శిఖం భూమిలో 2,3 అంతస్థుల భవనాలు, అపార్ట్మెంట్లు,వ్యాపార సముదాయాలు నిర్మిస్తున్న ఏ శాఖ అధికారులు అడ్డుకోలేరు.శిఖం భూమిలో,పద్మాలయా నర్సింగ్ హోం 464 స్క్వేర్ యాడ్స్,మరో 223 స్క్వేర్ యాడ్స్,గడ్డం వెంకటేశం 99 స్క్వేర్ యాడ్స్,నర్వ జ్యోతి,గంగారంలు 98 స్క్వేర్ యాడ్స్, కొమ్ము వీరేశం, కోయిలకొండ సుధాకర్ లు 146 స్క్వేర్ యాడ్స్,కోయిలకొండ సుధాకర్ 226 స్క్వేర్ యాడ్స్,నారాయణ 91 స్క్వేర్ యాడ్స్, దొడ్ల కిరణ్ 225 స్క్వేర్ యాడ్స్ శిఖం భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారు.శిఖం భూమిని సర్వే చేయమని, నిజనిజాలు తేల్చాలని జిల్లా కలెక్టర్ ఆదేశించిన తహసీల్దార్,ఏడి సర్వే,ఇరిగేషన్,పోలీసులు,పంచాయతీ అధికారులు అటువైపు తొంగి చూడడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి..అక్రమార్కులు అంతటితో ఆగకుండా పట్టణంలో నీటి పారుదల శాఖ నిర్మించిన అతిథి గృహ ప్రభుత్వ స్థలానికి ఎసరుపెట్టారు.254 సర్వే నంబర్ లో 1:20 ఎకరాల స్థలంలో పట్టణంలో అనేక ఏళ్ల క్రితం నిర్మించిన ప్రభుత్వ అతిథి గృహం కొన్నేళ్లుగా పూర్తిగా శితిలావస్థకు చేరుకుంది. భవనం పూర్తిగా పాడుబడటం, అధికారులు, నాయకులు ఎవ్వరు పట్టించుకోకపోవడంతో చుట్టుపక్కల గృహాల యజమానులు కొందరు అతిథి గృహం ప్రహరీ గోడను కూలగొట్టి లోపలికి చొరబడి భవనాలు నిర్మించారు.అతిథి గృహం లోపల నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులు రెవిన్యూ అధికారులకు చెప్పినా పట్టించుకున్న పాపాన పోలేదు.ఈ మధ్యకాలంలో కొందరు వ్యక్తులు ఏకంగా అతిథి గృహాశీ నిర్మించిన 254 సర్వే నంబర్ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి పావులు కదుపుతున్నారు.పెద్దశంకరంపేటలో ప్రభుత్వ స్థలాలను కంటికి కాపాలాగా కాపాడాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు ఇంత భారీ ఎత్తున కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్న ఉలుకుపలుకు లేకుండా ఉండడం కొసమెరుపు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకుని కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను కాపాడాలని పెద్ద శంకరంపేట ప్రజలు కోరుతున్నారు.





## ఘనంగా "కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి" జన్మదిన వేడుకలు....

**ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ...**







**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు సూరారం గ్రామంలోని విశ్వకర్మ కాలనీలోని వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ , ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్యఅతిథులుగా హాజరై కొండకల్ల శ్రీనివాస్ రెడ్డితో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రజాసేవలో మరింత అభివృద్ధి చెందాలని శ్రీనివాస్ రెడ్డిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, సీనియర్ నాయకులు వారాల వినోద్, కోల శ్రీకాంత్ ముదిరాజ్, సిద్దిక్, నాయకులు, అభిమానులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుషాయిగూడ లో రూ.76 లక్షల లతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి -పాల్గొన్నా సోమశేఖర్ రెడ్డి, చక్రపాణి గౌడ్



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ గ్రామంలో రూ.76 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం, కాలనీల అభివృద్ధి మరియు మౌలిక వసతుల విస్తరణ లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.



కుషాయిగూడ ప్రాంతంలో గతంలో కూడా పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించబడిన నేపథ్యంలో ఈ సీసీ రోడ్డు పనులు స్థానిక ప్రజలకు మరింత ప్రయోజనకరంగా నిలవనున్నాయి. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సోమ శేఖర్ రెడ్డి, బిఅర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ , టి ఆర్ పి ప్రధాన కార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్, సహ కార్యదర్శి నాలచెరువుల జనార్ధన్, సీనియర్ ఉపాధ్యక్షులు చల్ల వెంకటేష్ , సారా అనిల్ ముదిరాజ్, గంప కృష్ణ,వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు యువత ముందుకు రావాలి: సీఐ ఎం. బాలస్వామి




**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ సంస్కృతి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ సెమినార్ హాల్‌లో మరియు ఘట్కేసర్ లోని వివేకానంద జూనియర్ కళాశాల లో మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. బాలస్వామి ముఖ్య అతిథిగా, సబ్ ఇన్‌స్పెక్టర్ బి. ప్రభాకర్ రెడ్డి , ఏ రాఘవేంద్ర సబ్ ఇన్స్పెక్టర్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఐ ఎం. బాలస్వామి మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముక అని, మాదక ద్రవ్యాలు యువత జీవితాలను నాశనం చేస్తున్నాయని అన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, క్రమశిక్షణ మరియు మంచి విలువలతో ముందుకు సాగాలని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యం, కుటుంబం మరియు సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. యువతలో అవగాహన పెంపొందించడం ద్వారా మాదక ద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు.సబ్ ఇన్‌స్పెక్టర్ బి. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా మరియు వినియోగంపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విద్యార్థులకు సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. జానకి రాములు , మరియు వివేకానంద కళాశాల ప్రిన్సిపల్ పరుశురాం విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ఎం. హరి ప్రసాద్ మరియు కె. అనిల్ కుమార్ సమన్వయం చేశారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని "డ్రగ్స్‌కు నో చెప్పి, జీవితానికి అవును చెప్పాలి" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు.



# బి ఆర్ ఎస్ నాయకుడు మన్నే కృషంక్ పై కాంగ్రెస్ నాయకులు ఫైర్



**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ /.** బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ క్రిశాంక్ తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారని, ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని కంటోన్మెంట్ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. మైనంపల్లి హనుమంతరావు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ లపై కృశాంక్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరుగుతున్నాం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక నోరు పారేసుకుంటున్నారని అన్నారు. రాజకీయంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నాయకులను ఎదుర్కునే దమ్ము లేక వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. తెలుగు రాష్ట్రాలలోనే మైనంపల్లి హనుమంతరావుకు ప్రత్యేక గుర్తింపు ఉందని ఆయన పట్ల అసభ్యకర రీతిలో మాట్లాడడం సరికాదని అన్నారు. కంటోన్మెంట్ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళుతున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్ పై అసత్య ఆరోపణలు చేస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు అసత్య ప్రచారాలు మానుకోకపోతే క్రిశాంక్ కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# తాను ఎప్పటికీ బిజెపి కార్యకర్తనేనని రామకృష్ణ స్పష్టం చేశారు




**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ కంటోన్మెంట్ /** తన ఊపిరి ఉన్నంతవరకు భాజపాతోనే ఉంటానని, పార్టీ నుండి బహిష్కరించిన అంశం క్రమశిక్షణ కమిటీ పరిధిలో ఉందని త్వరలోనే నిజానిజాలు బయటకు వస్తాయని కంటోన్మెంట్ భాజపా బహిష్కృత నేత రామకృష్ణ అన్నారు. కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ అభివృద్ధికి సహకరించడం లేదని కంటోన్మెంట్ టి పి టి బకాయిల విషయంలో హైకోర్టును ఆశ్రయించినట్లు మాజీ కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యులు రామకృష్ణ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ బోర్డు కు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన టిపిటి బకాయిల చెల్లింపులపై గతంలోనే హైకోర్టును ఆశ్రయించగా ఇటీవల హైకోర్టు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కి ఫార్మ్ వన్ జారీ చేసినట్లు ఆయన వెల్లడించారు. 2023లో నామినేటెడ్ సభ్యుడిగా ఉన్న సమయంలోనే హైకోర్టును ఆశ్రయించగా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం నుండి 80 కోట్ల రూపాయల బకాయిలను రాబట్టి కంటోన్మెంట్ అభివృద్ధికి వెచ్చించినట్లు పేర్కొన్నారు. కంటోన్మెంట్ ప్రజల నుండి పన్నుల ద్వారా వచ్చే డబ్బులను రాష్ట్ర ఖజానాతో పాటు కంటోన్మెంట్ బోర్డు కు ఏకకాలంలో మళ్లిస్తే అభివృద్ధికి ఆస్కారం ఉంటుందని అన్నారు. కంటోన్మెంట్ ప్రాంతంలో మడ్ ఫోర్డ్ గుడిసెలలో నివాసం ఉంటున్న పేద ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం భూ బదలాయింపు చేసి చిత్తశుద్ధి చాటుకోవాలని డిమాండ్ చేశారు. ఎలివేటెడ్ కారిడార్ల విషయంలో రక్షణ శాఖ భూముల పరిహారం ద్వారా సమకూరిన 303 కోట్ల రూపాయలు తీసుకువచ్చి కంటోన్మెంట్ ఖాతాలో జమ చేసిన ఘనత కేంద్ర మంత్రులకే దక్కుతుందని అన్నారు.

# మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ తండ్రి మరణంతో మల్కాపురం ఈశ్వరయ్య పరమపదించిన మాజీ మంత్రి హరీష్ రావు





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వారి నివాసం లో ఈరోజు మాజీ మంత్రి హరీశ్ రావు ఎమ్మెల్యే మాణిక్ రావు గారితో కలిసి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య గారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తీవ్ర శోకసంద్రంలో ఉన్న శివకుమార్ గారిని ఓదార్చి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈశ్వరయ్య గారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆకాంక్షించారు.

# ఎండిఆర్ ఫౌండేషన్‌కు 23వ జాతీయ అవార్డు

## సేవా కార్యక్రమాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు






**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాలో ప్రపంచ పర్యావరణదినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లోని తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన పర్యావరణ మిత్ర నేషనల్ అవార్డ్స్ 2026 కార్యక్రమంలో ఎండిఆరఫౌండేషన్‌కు జాతీయ అవార్డు లభించింది. ఈ అవార్డును హర్యానా మరియు హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా పాల్గొని అందజేశారుఈ కార్యక్రమంలో యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణు గారు, జాతీయ చైర్మన్ డా యామినేని ఉప్పలరావు సినీ నటి పూజిత జొన్నలగడ్డ అంతర్జాతీయ మోడల్ ఆశ్రిత రొయ్యూరు తదితర ప్రముఖులు పాల్గొన్నారుపటాన్‌చెరు కేంద్రంగా గత ఎన్నో సంవత్సరాలుగా ఎండిఆర్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న అనాధ శవాల అంత్యక్రియలు పేదలకు ఆర్థిక సహాయం విద్యార్థులకు విద్యా ప్రోత్సాహం, వైద్య సహాయం, రేషన్ కిట్ల పంపిణీ, సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎం డిఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఎండి ఆర్ ఫౌండేషన్‌కు లభించిన 23వ జాతీయ అవార్డును గౌరవంగా



స్వీకరిస్తున్నాం. ఇది మా సేవా బాధ్యతను మరింత పెంచింది. ప్రజల ఆశీర్వాదాలు సహకారంతో మున్ముందు కూడా మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాంఅని తెలిపారు.

# నాగారం డివిజన్ రెండు డివిజన్లు గా విభజించాలి: ఎంఎంసి కి వినతి పత్రం..

**రాంపల్లి నీ డివిజన్ గా ఏర్పాటు చేయాలి. నాగరాజు యాదవ్..**
**15కిలోమీటర్ల విస్తీర్ణం తో నాగారం డివిజన్ పర్యవేక్షణ కు ఇబ్బంది. మునిగంటి సురేష్**





**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో నాగారం డివిజన్‌ను రెండు డివిజన్లుగా విభజించాలని కోరుతూ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ జడ్పీటీసీ మునుగంటి సురేష్ మాట్లాడుతూ, నాగారం డివిజన్ నంబర్--5 లో సుమారు 7వేల నుంచి 80 వేల వరకు ఓటర్లు ఉండటంతో పాటు డివిజన్ విస్తీర్ణం 10 నుంచి 15 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉందని తెలిపారు. నాగారం, రాంపల్లి, కరీంగూడ, గోధుమకుంట, రాంపల్లి దాయరా, బోగారం గ్రామాలు మరియు రెండు హామ్లెట్లు ఈ డివిజన్ పరిధిలో ఉండటంతో పరిపాలనా పరంగా, అధికారుల క్షేత్రస్థాయి పర్యవేక్షణలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. రాంపల్లిని కేంద్రంగా చేసుకుని రాంపల్లి, కరీంగూడ, గోధుమకుంట, రాంపల్లి దాయరా, బోగారం గ్రామాలను కలిపి ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేసి రాంపల్లిని ప్రత్యేక డివిజన్‌గా ప్రకటిస్తే పరిపాలన మరింత సులభతరం అవుతుందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, శ్రీరాములవారి పాదాలు నిలిచిన పవిత్ర క్షేత్రంగా రాంపల్లి ప్రాంతం చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగి ఉందని పేర్కొంటూ, ఆ విశిష్టతను పరిరక్షించే విధంగా “రాంపల్లి డివిజన్”ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల అభివృద్ధి, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ఈ ప్రతిపాదనను ప్రభుత్వం, సంబంధిత అధికారులు సానుకూలంగా పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బుధవరం లక్ష్మి, మాజీ అధ్యక్షులు బుధవరం వేణుగోపాల్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగా రెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, ఏనుగు మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎలసాని నాగరాజ్ యాదవ్, కార్యదర్శి సురేందర్ రెడ్డి, జెమ్మల్ల మధు గౌడ్, విజయలక్ష్మి, చందు తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా కమీషనర్ రవీంద్ర సాగర్ ఆధ్వర్యంలో బయో డైవర్సిటీ కార్యక్రమం..

**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా డిప్యూటీ కమిషనర్ రవీంద్ర సాగర్ సోమవారం కాప్రాసర్కిల్ అర్బన్ బయోడైవర్సిటీ ఆధ్వర్యంలో పద్మశాలి టౌన్షిప్ పార్క్ యందు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. . ఈ కార్యక్రమంలో సాయి తేజ డిప్యూటీ సూపర్వైజర్ ఉప్పల్ సర్కిల్ సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ రామ్కీ సర్కిల్ ఇంచార్జ్ నవీన్ కుమార్ రెడ్డి, కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి మరియు కాలనీ అసోసియేషన్ మెంబర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ పర్యావరణ పరిరక్షణకు గ్లోబల్ వార్మింగ్ ను దృష్టిలో పెట్టుకొని ప్రతి వారు మొక్కలు విరివిగా నాటాలని ఇందుకు గాను రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యత తీసుకొని వారి కాలనీలోని పార్కులు, ప్లే గ్రౌండ్ లో, రోడ్ల వెంట మరియు ఖాళీ ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటాలని తెలియజేశారు.



# గాంధీ సరోవర్‌కు.. రక్షణ భూములు



## రాజ్‌నాథ్‌కు థ్యాంక్స్ చెప్పిన సీఎం రేవంత్

- ఆదిలాబాద్‌లో విమానాశ్రయం విస్తరణ
- కార్గో, ఎంఆర్‌వో, హ్యాంగర్ సౌకర్యాలు కల్పించాలని వినతి
- సాయంత్రం రైల్వే మంత్రితో రేవంత్ కీలక భేటీ
- మెట్రో రుణ విడుదలపై కేంద్రం పెద్దలతో చర్చలు

**వాస్తవ తెలంగాణ**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ఢిల్లీలో సమావేశమయ్యారు. మూసీ నది ప్రక్షాళనలో భాగంగా బాపూఘాట్ వద్ద చేపడుతున్న ప్రతిష్ఠాత్మక 'గాంధీ సరోవర్' ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములను బదలాయించడంపై చర్చించారు. కేంద్రం నుంచి భూములు అప్పగించేందుకు గ్రీన్ సిగ్నల్ లభించినందుకు ముఖ్యమంత్రి రక్షణ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుల్లో ఒకటైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ, యుటిలిటీస్ బదలాయింపు వంటి అంశాల్లో పూర్తి సహకారం అందిస్తామని కేంద్ర మంత్రికి రేవంత్ రెడ్డి తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశమైనందున రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తామని వివరించారు. ఆదిలాబాద్ లో రానున్న భారతీయ వాయు సేన ఎయిర్‌పోర్ట్ ను భారీగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహకరిస్తామని రాష్ట్ర ప్రభుత్వం తరుపున హామీ ఇచ్చారు

### కేంద్రమంత్రికి సీఎం పలు విజ్ఞప్తులు

భారత వాయుసేన టెర్మినల్‌తో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించనున్న పౌర విమానయాన శాఖకు చెందిన టెర్మినల్ బిల్డింగ్‌తో పాటుగా కార్గో, ఎంఆర్‌వో, హ్యాంగర్ సౌకర్యాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేలా సహకరించాలని రక్షణ మంత్రిని కోరారు. ఇటీవల మధ్య ప్రాచ్య ఆసియాలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎయిర్‌లైన్స్ తమ హ్యాంగర్స్‌ను ఏర్పాటు చేసుకోవడానికి అత్యంత అనుకూలమైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను ఆ దిశగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర సమీపంలో డీఆర్‌డీవో/డీఆర్‌డీఎల్ ఎంచుకున్న ప్రదేశంలో వారికి సంబంధించిన కీలకమైన ప్రాజెక్ట్‌ను త్వరగా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

### నిధులు, ప్రాజెక్ట్ లపై..

ఇది ఇలా ఉంటే రాష్ట్రానికి రావాల్సిన కేంద్ర నిధులు, ప్రాజెక్టులపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. యాసంగి ధాన్యం కొనుగోలు కోటా మరో 20 లక్షల టన్నులు పెంచాలని కేంద్రాన్ని డిమాండ్ చేయనున్నారు. రైతులకు యూరియా కొరత రాకుండా ముందస్తు సరఫరా కోరనున్నారు. రామగుండం యూరియా ఉత్పత్తి మొత్తాన్ని తెలంగాణకే కేటాయించాలని విజ్ఞప్తి చేయనున్నారు. రాయదుర్గం భూముల వ్యవహారంలో ఎస్‌బీఐ తీరు పై కేంద్రానికి ఫిర్యాదు చేయనున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి, ఆర్బీఐ గవర్నర్ దృష్టికి ఈ అంశాలను తీసుకెళ్లనున్నారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ఖర్గే, కేసీ వేణుగోపాల్, ప్రియాంక గాంధీలతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ కానున్నారు. మంత్రివర్గ విస్తరణ, శాఖల మార్పులపై హైకమాండ్‌తో చర్చించే అవకాశాలు ఉన్నాయి.

### కిషన్ రెడ్డి సమక్షంలో రైల్వే మంత్రితో..

మెట్రో ఫేజ్ 1 రీఫైనాన్సింగ్ వివాదంపై కేంద్రంతో తాడోపేడో తేల్చుకునేందుకు సీఎం సిద్ధమయ్యారు. మెట్రో ఫేజ్ 2 విస్తరణ సమస్యలపై రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తో సోమవారం సాయంత్రం రేవంత్ సమావేశం కానున్నారు. ఈ సమావేశానికి మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా హాజరుకానున్నారు. ఐఆర్‌ఎఫ్సీ లోన్ విడుదల జాప్యంపై ఈ భేటీలో రేవంత్ చర్చించనున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ సహా మెట్రో విస్తరణ కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురానున్నారు.



# బోగారం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో పౌరసరఫరాల శాఖ ఆకస్మిక తనిఖీలు

**బియ్యం నాణ్యత, నిల్వలపై ప్రత్యేక దృష్టి -- ప్రభుత్వ సరఫరాల పర్యవేక్షణలో భాగంగా తనిఖీలు**



**మేడ్చల్ జిల్లా కీసర మండలం విద్యార్థులకు,** చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న ఆహార ధాన్యాలు నాణ్యంగా చేరుతున్నాయా లేదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు పౌరసరఫరాల శాఖ అధికారులు బోగారంలోని మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ (బాయ్స్ హాస్టల్)తో పాటు అంగన్‌వాడీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. తెలంగాణ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ హెడ్ ఆఫీస్ కమిషనర్ ఆదేశాల మేరకు క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ ఎం.ఏ. రషీద్ ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం హాస్టల్‌ను సందర్శించింది. విద్యార్థులకు అందిస్తున్న బియ్యం నాణ్యత, నిల్వల నిర్వహణ, గోదాముల పరిస్థితి, ఆహార పదార్థాల వినియోగ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించింది. తనిఖీల సందర్భంగా గోదాముల్లో నిల్వ ఉంచిన బియ్యం సంచులను పరిశీలించిన అధికారులు, వాటి నాణ్యత ప్రమాణాలను పరీక్షించేందుకు నమూనాలను సేకరించారు. బియ్యంలో తేమ శాతం, గింజల నాణ్యత, కల్తీ లేకుండా ఉన్నాయా అనే



అంశాలను పరిశీలించినట్లు సమాచారం. అలాగే ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ధాన్యాలను భద్రపరుస్తున్నారా లేదా అనే విషయాన్ని కూడా అధికారులు తనిఖీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన అధికారులు చిన్నారులకు అందిస్తున్న పోషకాహార సరఫరాలు, ఆహార పదార్థాల నిల్వ విధానం, పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలించారు. రికార్డులు, స్టాక్ వివరాలను తనిఖీ చేసి, సరఫరాల్లో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ సంక్షేమ



హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేస్తున్న ఆహార ధాన్యాల నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండదని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులు, చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా పర్యవేక్షణ చర్యలను మరింత కట్టుదిట్టం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న బియ్యం, ఇతర ఆహార పదార్థాలు లబ్ధిదారులకు నాణ్యంగా చేరేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, నాణ్యత ప్రమాణాల పరిరక్షణకు నిదర్శనంగా నిలిచాయి.

# బోడుప్పల్‌లో కాంగ్రెస్ బిఎల్ఎలకు (ఎస్ ఐ ఆర్)పై ప్రత్యేక శిక్షణ సదస్సు..

**-శిక్షణ శిబిరంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి ..**




**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా మల్కాజ్గిరి కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్‌లోని బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్-మల్కాజ్గిరి డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసే కీలక ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా (బి ఎల్ ఏ)లు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఓటరు జాబితాలో తప్పులు, లోపాలు లేకుండా చూసుకోవడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోలు ముఖ్య భూమిక పోషించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, సింగిరెడ్డి పద్మారెడ్డి, కొత్త చందర్ గౌడ్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, భూక్య సుమన్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# సదాశివపేటలోఅంతర్జాతీయయోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న చింత సాయి నాథ్


**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నదాశివపేటలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి తనయుడు చింత సాయి నాథ్ పాల్గొని యోగా ఆసనాలు చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా అందిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు యువత ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.




# నాగారం డివిజన్ లో అన్నారయా చెరువు శిఖం భూమి నీ కబ్జా నుండి కాపాడండి..







**ప్రజావాణి లో మల్లారెడ్డి , సుధాకర్ రెడ్డి ఫిర్యాదు..** మేడ్చల్ జిల్లా నాగారం డివిజన్ లో రెవిన్యూ సర్వే నెంబర్ 332 అన్నారాయని చెరువు శిఖం లో తప్పుడు గ్రామ కంఠం రికార్డు సృష్టించి అక్రమంగా గృహనిర్మాణం చేస్తుంటే మండల తహసీల్దార్ కీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కి ఎన్ని సార్లు పిర్యాదు చేసిన ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం తో పనులు యధావిధిగా జరిగాయి.ప్రభుత్వ భూమి నీ అక్రమ నిర్మాణాల నుండి, అక్రమ కబ్జాదారుల నుండి కాపాడి ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సోమవారం కలెక్టర్ ప్రజావాణి లో నాగారం పెద్దలు నాయకులు బైరెడ్డి మల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్ కొమరవెల్లి అనిత సుధాకర్ రెడ్డి పిర్యాదు చేశారు.

# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని కన్నకొడుకునూ కడతేర్చినా తల్లి,ప్రియుడు

**-సంచలనం సృష్టించిన రెండేళ్ల బాలుడి హత్య కేసును ఛేదించినా కీసర పోలీసులు..**

**-అరెస్ట్ చేసి రీమండుకు పంపినా పోలీసులు..**










**కీసర మండలం వాన్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో కీసరలోని చిర్యాల గ్రామంలోని ఈడెన్ గార్డెన్స్‌కు చెందిన రంగా స్వామి తన రెండేళ్ల కుమారుడు రంగా హరికృష్ణ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందినట్లు జూన్ 13న కీసర పోలీసులకు రంగస్వామి ఫిర్యాదు చేశాడు. మే 29న బాలుడు పడిపోవడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడని తల్లి రంగా జ్యోతి చెప్పగా, ఆసుపత్రికి తరలించగా వైద్యులు బాలుడు అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారు.అయితే కేసుపై అనుమానం వ్యక్తం చేసిన పోలీసులు సీసీటీవీ ఫుటేజ్, సాక్షుల వాంగ్మూలాలు, సాంకేతిక ఆధారాలను పరిశీలించారు. ఈ క్రమంలో జ్యోతి, మొగిళ్ల నవీన్ మధ్య వివాహేతర సంబంధం ఉన్నట్లు గుర్తించారు.దర్యాప్తులో భాగంగా ఘటన జరిగిన రోజు నవీన్ ఇంటికి వచ్చినట్లు, అనంతరం బాలుడిని ఆసుపత్రికి తరలించడంలో కూడా పాల్గొన్నట్లు తేలింది. అనుమానాస్పద పరిస్థితుల నేపథ్యంలో జూన్ 19న బాలుడి మృతదేహాన్ని వెలికి తీసి ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించారు. పోస్టుమార్టం నివేదిక కోసం పోలీసులు ఎదురుచూస్తున్నారు.పోలీసుల విచారణలో తమ అక్రమ సంబంధానికి బాలుడు అడ్డుగా ఉన్నాడని భావించిన జ్యోతి, నవీన్ ముందస్తు కుట్ర పన్ని బాలుడిని హత్య చేసినట్లు నిర్ధారణకు వచ్చింది. నవీన్ బాలుడిని నేలపై బలంగా కొట్టగా, జ్యోతి సహకరించినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం ప్రమాదవశాత్తు జరిగిన ఘటనగా చిత్రీకరించేందుకు బాలుడిని ఆసుపత్రికి తరలించినట్లు దర్యాప్తులో బయటపడింది.ఈ కేసులో ప్రధాన నిందితులైన మొగిళ్ల నవీన్, రంగా జ్యోతిని పోలీసులు అరెస్ట్ చేసి తదుపరి విచారణ కొనసాగిస్తున్నామని చక్రపాణి (జవహర్ నగర్ ఏసిపి , కీసర సి ఐ ఆంజనేయులు తెలిపారు.

# మున్సిపల్ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలి

- ★2వ పిఆర్సిలో కనీస వేతనం రూ.26,000/-లుగా నిర్ణయించాలో
- ★మరణించిన కార్మికుల దహన సంస్కరాలకు రూ.30,000/లు ఇవ్వాలి
- ★రిటైర్మెంట్ బెనిఫిట్, హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలి..
- ★పాలడుగు సుధాకర్ ప్రధాన కార్యదర్శి
- ★తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ..







**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం సోమవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ మరియు హెల్ప్ ఏజ్ యూనియన్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్ శ్రీనివాస్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు అనంతరం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్, సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు జె .చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీలలో సుమారు 65 వేల మంది మున్సిపల్ ఉ ద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారు. సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్నా పర్మినెంట్, కనీస వేతనాలు అమలు కావడం లేదు. అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వడం లేదు. అనేక మున్సిపాల్టీలలో నెలల తరబడి వేతనాలు చెల్లించడం లేదు. కార్మికులకు ఎలాంటి రక్షణ సదుపాయాలు కల్పించకపోవడంతో పనిచేసే క్రమంలో ప్రమాదాలు జరిగి అనేక మంది మరణిస్తున్నారు. అటువంటి వారికి ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం చెల్లించడం లేదు. దీంతో నిత్యం మురికి మలినాలలో పనిచేస్తున్న కార్మికులు అస్వస్థతకు గురైనా, రోగాల బారిన పడిన, ప్రమాదాలకు గురైన ఏలాంటి వైద్య సేవలు అందని పరిస్థితి ఎదురౌతుంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మున్సిపాల్టీలలో ఉన్న ఈ సమస్యను పరిష్కరించి ప్రభుత్వ ఆసుపత్రులలో ఇఎస్ఐ వైద్య సేవలకు విభాగాన్ని కేటాయించి వైద్యాన్ని కార్మికులకు అందించాలి.రాష్ట్రంలో మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులకు పిఆర్సిలలో నిర్ణయించిన మినిమమ్ బేసిక్-పేని కనీస వేతనంగా చెల్లిస్తున్న ఆనవాయితీ ఉంది. కానీ గత ప్రభుత్వం జీవో నెం. 60 ప్రకటించినప్పటికీ జీఓలో పేర్కొన్న కేటగిరీల వారీ వేతనాలను మున్సిపల్ కార్మికులకు చెల్లించకపోవడంతో 11వ పిఆర్ సి నిర్ణయించిన మినిమమ్ బేసిక్ రూ.19,000/-లు, రూ.22,900/-లు, రూ.31,040/-లను కేటగిరీల వారి వేతనాలు మున్సిపల్ కార్మికులకు అమలు కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు చెల్లిస్తామని ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామినిచ్చింది. 2సంవత్సరాలు కావస్తున్నా అమలుకు నోచుకోలేదు. 2వ పిఆర్సి లోనైన కనీస వేతనం రూ.26,000/లుగా నిర్ణయించి కేటగిరీల వారిగా అమలు చేయాలి. వివిధ ప్రభుత్వం శాఖలలోని వారికి అమలు చేస్తున్న విధంగా మున్సిపల్ కార్మికులందరికి డిఏ అమలు చేయాలి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సిఐటియు అధ్యక్షుడు జే చంద్రశేఖర్ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బందికి 2005-2006 సంవత్సరాల నుండి పి.ఎఫ్, ఇఎస్ఐ అమలౌతున్నది. కార్మికుల వాటా, ప్రభుత్వ వాటాను కలిపి కార్మికుల ఖాతాలలో జమ చేస్తున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మున్సిపాల్టీలలో కార్మికుల వేతనాల నుండి డబ్బులు కట్ చేస్తున్నప్పటికీ పి.ఎఫ్. ఇఎస్ఐ ఖాతాలలో జమ చేయడం లేదు. దీంతో కోట్ల రూపాయలకు బకాయిలు పెరిగిపోయాయి. తక్షణమే పి.ఎఫ్, ఇఎస్ఐ బకాయిల సమస్యను పరిష్కరించాలి. కార్మికుల వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన, చనిపోయిన కార్మికుల స్థానంలో గతంలో అవకాశం కల్పించిన విధంగా మున్సిపల్ కార్మికుల స్థానంలో రీప్లేస్మెంట్ చేయాలి మున్సిపాల్టీలలో విలీనమైన పంచాయతీల కార్మికులకు గెజిట్ అయిన నాటినుండే మున్సిపాల్టీలలో అమలు చేస్తున్న వేతనాలు ఇవ్వాలి. దహన సంస్కరాల ఖర్చులకు రూ.30,000/లు చెల్లించాలి. ఐఎఫ్ఎంఐఎస్ ఆన్లైన్ పోర్టల్లో నమోదు కాని మున్సిపల్ కార్మికుల పేర్లను తక్షణమే నమోదు చేయాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి, పని చేసిన కాలానికి వేతనాలు చెల్లించాలి అని డిమాండ్ చేశారు.జిల్లా కార్యదర్శి ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన పిఆర్సిలో కనీస వేతనం రూ.26,000/-లు నిర్ణయించాలని, మున్సిపల్ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని, కొత్త కార్మికులకు జీఓ ప్రకారం వేతనాల అమలు, తమరి పరిధిలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు సహాయ కార్యదర్శి ఉన్నికృష్ణన్ కె. జిల్లా మున్సిపల్ నాయకులు ఆరోగ్యం ముత్యాలు సుధాకర్ రవి ప్రశాంత్ సుగుణ, శ్రీను లడ్డు పేరు బిక్షపతి నవనీత తో పాటు మున్సిపల్ కార్మికులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు పెద్దపేట..!

**సీఎం రేవంత్ సర్కార్ నిర్ణయం నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమంలో పరమేశ్వర్ రెడ్డి**







**ఉప్పల్ నియోజకవర్గం వాన్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ పెద్దపీట వేస్తుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.నియోజకవర్గంలోని ఉప్పల్ జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కు రూ.18 కోట్లు, కుషాయిగూడ జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కు రూ.19 కోట్ల చొప్పున పాఠశాలల అప్ గ్రేటెషన్స్ కు నిధులు మంజూరు చేయించినట్టుగా చెప్పారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాచారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు వసునూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సోమవారం నాచారం డివిజన్‌లోని వెస్లీ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. "సీఎం రేవంత్ రెడ్డి స్ఫూర్తితో విద్యకు పెద్దపీట వేస్తున్నాం" "ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు అన్ని వసతులు కల్పించడం మా బాధ్యత" "చదువుతోనే పేదరికం పోతుంది, సమాజం మారుతుంది" "ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలి, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది" అని అన్నారు. వందలాది మంది విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వసునూరి ప్రకాష్ రెడ్డి ,బి శ్రీకాంత్ గౌడ్ ,హెచ్.ఆర్. మోహన్ ,జి. కృష్ణా రెడ్డి ,రామ్ రెడ్డి, రమేష్ గౌడ్, అశ్వత్థామ రెడ్డి, మహేష్ యాదవ్, కృష్ణ యాదవ్, సుధాకర్ రెడ్డి, నూతనకంటి రాజు, బాలరాజు, కాప్రా సాయి, నరసింగ్ రావు, సునీల్ రెడ్డి, రఘు, కృపాకర్, అజీమ్, కోటేష్, కోత వెంకటేష్ గౌడ్, ఖయ్యూం, ఫహీమ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, యూసుఫ్, షాహిక్, రేవంత్, జాఫర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.మహిళా నాయకులు ఉమా, భావనా గౌడ్, భారతమ్మ, ఛాదు పాల్గొన్నారు. అలాగే పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, ఎంఈఓ రామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, (ఎన్ ఎస్ యు ఐ)నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో.. రెంట్ జాస్తి!

## ఐటీ ఉద్యోగులకు అద్దెల గుబులు

- సొంత ఇంటి వైపు సరికొత్త ఆలోచనలు
- ఐటీ కారిడార్‌లో పెరుగుతున్న ఇంటి రెంట్లు
- ఆఫీసులకు రావాలని కంపెనీల హుకుం
- గచ్చిబౌలి, మనికొండ, కొండాపూర్, మాదాపూర్, తెల్లాపూర్ ఏరియాల్లో డిమాండ్
- పెద్దమొత్తంలో రెంట్లు పెంచేసిన ఇంటి ఓనర్లు
- 2 బీహెచ్‌కే ₹40 నుంచి ₹50వేల డిమాండ్
- సొంతింటి కొనుగోలు బెటర్ అంటున్న ఐటీ జాబర్స్
- అపార్ట్‌మెంట్లు, విల్లాల వైపు చూపులు
- రాబోయే రెండు మూడేళ్లలో స్థిరమైన వృద్ధి ఉంటుందన్న రియల్ వ్యాపారులు

హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో గడిచిన కొన్ని నెలలుగా నివాస గృహాల అద్దెలు ఊహించని రీతిలో పెరిగిపోవడం సగటు ఉద్యోగులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. కరోనా తర్వాతి పరిణామాల్లో వర్క్ ఫ్రమ్ హోమ్ పూర్తిగా ముగిసిపోవడం, గ్లోబల్ కంపెనీలన్నీ ఉద్యోగులను ఆఫీసులకు రప్పించడంతో పశ్చిమ హైదరాబాద్ పరిధిలోని గచ్చిబౌలి, మణికొండ, కొండాపూర్, మాదాపూర్, తెల్లాపూర్ వంటి పరిసర ప్రాంతాల్లో ఫ్లాట్ల కొరత ఏర్పడింది. దీన్ని ఆసరాగా చేసుకుని ఓనర్లు అద్దెలను భారీగా పెంచేశారు. సాధారణ 2బీహెచ్‌కే, 3 బీహెచ్‌కే ఫ్లాట్ల అద్దెలు ఏకంగా నెలకు ₹40వేల నుండి ₹60వేల వరకు పలుకుతుండటంతో ఐటీ ఉద్యోగులు ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నారు.

**వాస్తవ తెలంగాణ**

### అపార్ట్‌మెంట్లు, విల్లాల వైపు చూపు..


ఉద్యోగుల్లో మారిన మైండ్ సెట్ కారణంగా ఐటీ కారిడార్ చుట్టుపక్కల శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సరికొత్త లొకేషన్లలో ఫ్లాట్ల విక్రయాలు ఒక్కసారిగా పుంజుకున్నాయి. తెల్లాపూర్, అమీన్‌పూర్, పటాన్‌చెరు, కొల్లూరు , నార్సింగి, గండిపేట పరిసర ప్రాంతాల్లో బడ్జెట్ అపార్ట్‌మెంట్లతో పాటు లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీలు, సెమీగ్రేడెడ్ విల్లా ప్రాజెక్టుల వైపు ఐటీ నిపుణులు మొగ్గు చూపుతున్నారు. బ్యాంకులు కూడా ఐటీ ఉద్యోగుల జీతాల ప్రొఫైల్‌ను బట్టి సులభంగానే 80 నుండి 90 శాతం వరకు గృహ రుణాలు మంజూరు చేస్తుండటం ఈ కొనుగోళ్ల జోరుకు మరింత ఊపునిస్తోంది.

### అద్దె కట్టే బదులు ఈఎంఐ మేలు..

ప్రతి నెలా అంత భారీ మొత్తంలో అద్దెలు కట్టి యజమానుల జేబులు నింపే కంటే.. కొద్దిగా డౌన్ పేమెంట్ సర్దుబాటు చేసుకుని, ఆ మొత్తాన్ని బ్యాంకు ఈఎంఐగా మార్చుకోవడమే ఉత్తమమనే ధోరణి ఐటీ ఉద్యోగుల్లో స్పష్టంగా పెరిగినట్లు రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. నెలకు ₹50వేల అద్దె రూపంలో చెల్లిస్తే ఐదేళ్ల తర్వాత మన చేతిలో ఏమీ మిగలదని, అదే మొత్తాన్ని హోమ్ లోన్ ఈఎంఐగా చెల్లిస్తే దీర్ఘకాలంలో ఒక సొంత ఆస్తి సమకూరుతుందనే ఆర్థిక స్పృహ కొత్త తరం టెక్కీల్లో కనిపిస్తోంది.

### స్థిరమైన మార్కెట్ వృద్ధి..

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో హైడ్రా యాక్షన్ తదితర పరిణామాల తర్వాత ప్రస్తుతం కేవలం క్లియర్ టైటిల్స్, రేరా అనుమతులు ఉన్న ప్రాజెక్టులకే డిమాండ్ ఉంటోంది. నివాస గృహాల విలువ ఏటా స్థిరంగా పెరుగుతుండటం, హైదరాబాద్ ఐటీ రంగ భవిష్యత్తుపై నమ్మకం ఉండటంతో.. అద్దె ఇళ్ల ఇబ్బందుల కంటే సొంత ఫ్లాట్ కొనుగోలు వైపే ఎక్కువ మంది మొగ్గు చూపుతున్నారు. ఈ ట్రెండ్ ఇలాగే కొనసాగితే రాబోయే రెండు మూడు త్రైమాసికాల్లో నివాస ఇళ్ల అమ్మకాలు మరిన్ని సరికొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.



# నా పై ఆరోపణలు చేయడం సరికాదు నిజాలు తెలుసుకొని మాట్లాడితే మంచిది



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల కేంద్రం లో నీ సొసైటీ లో యూరియా బస్తా లు సొసైటీ చెర్మన్ కులకర్ణి అనంత రావు 50బాస్తలు తీసుకున్నాను అని పేపర్ లలో రాయడం సరికాదు ఎవరో ఏదో చెపితే రిపోర్టర్ లు ఎలా రాస్తారు. నిజ నిజాలు తెలుసుకొని రాస్తే బాగుండేది నా పైన వివిధ రాజకీయ నాయకులు నాపైన ఆరోపణలు చేయడం సరికాదు అని మడ్డిపడ్డారు. సొసైటీ లో విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ 50 యూరియా బస్తాలు నేను తీసుకున్నాను అని గ్రామ రాజకీయ నాయకులు నాపై ఆరోపణలు చేస్తున్నారు. నిజానిజాలు తెలుసుకొని మాట్లాడితే బాగుండేది. సొసైటీ కి యూరియా బస్తాలు 100వచ్చాయి రైతులు వచ్చి 50బస్తాలు వరకు తీసుకెళ్లారు ఇంకా యాభై బస్తాల కోసం ఎవరు రాలేదు. ఎవరు రాకపోవడం తో యాభై బస్తాలకు డబ్బులు కట్టి రైతుల పేరు మీద నేను తీసుకెళ్లడం తప్పు అని మడ్డిపడ్డారు. చెర్మన్ ఉన్న అని ఉచితం గా తీసుకెళ్లాలేదు. అన్ని బాస్తలకు డబ్బులు కట్టి తీసుకెళ్యాను. తీసుకెళ్లిన అనంతరం ఇద్దరు రైతులు వచ్చారు నాకు ఆయిదు బస్తాలు కావాలంటే వారికీ కూడా ఇచ్చాను. అగ్రికల్చర్ అధికారులకు కంప్లైంట్ కూడా ఇచ్చారు. నిజానిజాలు తెలుసుకొని ఎవరికి అయినా కంప్లైంట్ ఇవ్వండి. అని అన్నారు. క్రాప్ లోన్ తీసుకోని కట్టానీ వాళ్ళు చాలా ఉన్నారు. ఈ రైతు సంఘము లో లోన్ తీసుకోని కట్టకుండా తిరుగుతూ ఈ రోజు సొసైటీ చెర్మన్ మీదనే కుంబకోణం చేస్తున్నాడు అని ఆరోపణలు చేస్తున్నారు. రైతు సంఘము నుండి మీకు కూడా నోటీసులు పంపి లోన్ అన్ని కట్టాలి. అప్పుడు మన సంఘము బాగుపడుతుంది.ఏల్టీ లోన్ తీసుకున్న వారు తొందరగా కడితే మిగితా రైతులకు లోన్ తీసుకోవడానికి వీలుంటుందని అయన అన్నారు.

# ఇసోజిపేట గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండేందుకే ఈ మెడికల్ క్యాంప్. సర్పంచ్/ఉప సర్పంచ్



**వాస్తవ తెలంగాణ న్యూస్ పుల్కల్** పుల్కల్ మండలంలోని ఇసోజిపేట గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు లో భాగంగ గ్రామ ప్రజల ఆరోగ్యమే పరమావధిగా, సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందాని''ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన M.N.R ఆసుపత్రి గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానమని సర్పంచ్ విజేందర్ రెడ్డి అన్నారు .ఉప సర్పంచ్ రవికుమార్ మాట్లాడుతూ ఇసోజీపేట గ్రామంలో ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందాలన్నదే మా లక్ష్యంమనీ గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనదే మ ఉదేశ్యమనీ ఈరోజు క్యాంపు (78)మంది ప్రజలు పాల్గొన్నాదుకు సంతోషంగా ఉందని ఉప సర్పంచ్ రవికుమార్ అన్నారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు, దంత వైద్య పరీక్షలు, ఫిజియోథెరపీ, జనరల్ చెకప్, బీపీ, షుగర్, ఈ సి జీ తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకన్నందుకు మా పాలకవర్గము తరపున ఆసుపత్రి వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజన్న. డాక్టర్ శ్వేత. డాక్టర్ వీణ. డాక్టర్ సందీప్. డాక్టర్ గౌరీ .డాక్టర్ ఉష. నర్సులు లక్ష్మి. ఉష .పరిమళ. ప్రజలు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలల పై డి ఈ ఓ రేణుక కి వినతి పత్రం అందించినా బండిరలా కిషోర్



**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం లో అనుమతులు లేని పాఠశాలల పై కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ బండిరలా కిషోర్ సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో ఉప్పల్ నియోజకవర్గం ఎన్ ఎస్ యు ఐ నాయకులు బండిరాల కిషోర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రైవేట్ పాఠశాలలు యాదేచ్ఛ గా అడ్మిషన్స్ రూపం లో అధిక 1,00,000/ల లక్షల రూపాయలు వాసులు చేస్తున్నారు. , డ్రెస్సులు, పుస్తకాలు అమ్ముతున్నారు. దీని వలన పేద మరియు మధ్య తరగతి విద్యార్థులు విద్యకీ దూరం అవుతున్నారు. మరియు తల్లి తండ్రులు అప్పుల పలు అవుతున్నారు. దీనికి పై తక్షణమే విద్య చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని డి ఈ ఓ రేణుక కి ఎన్ ఎస్ యు ఐ బండిరలా కిషోర్ కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు, తరుణ్, కిరణ్, రమేష్, మురళి, సాయి, రవి, నజం తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి



**హైదరాబాద్,వాస్తవ తెలంగాణ న్యూస్:** ఈనెల 26 శుక్రవారం రోజున హైదరాబాదులోని ఎల్బీనగర్ స్వకులశాలి సమాజ భవనంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర సదస్సును విజయ వంతం చేయాలని ఇట్టి కార్యక్రమం తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర సంఘము అధ్యక్షుల ఈగ వెంకటేశ్వరులు ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్లు సంగారెడ్డి –మెదక్ జిల్లా అధ్యక్షులు శ్రీ జట్ల. భాస్కర్ సోమవారం నారాయణ్ ఖేడ్ లో ఆవిష్కరించారు. ఈ సదస్సులో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాల మరియు భవిష్యత్ కార్యాచరణ పద్మశాలి ఉద్యోగుల సమస్యలు మొదలైన అంశం లపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. సంగారెడ్డి – మెదక్ జిల్లా పద్మశాలి ఉద్యోగులందరూ పాల్గొని సదస్సు విజయం వంతం చేయాలని కోరార. కార్యక్రమంలో సాయిప్రసాద్ కార్యనిర్వాక కార్యదర్శి,కార్యవర్గ సభ్యులు పాశికంటి లక్ష్మి నారాయణ, వెంకటేష్,పోలా. భూమయ్య,ఇంజమూరి.హనుమండ్లు, మద్దెల. ప్రదీప్,వేణుగోపాల్, గోవర్ధన గిరి, గోపీరాజ్ పాల్గొన్నారు.

